I LOVE READING

# లదాఖ్ లో ఉండే సోనమ్

మనిష్ లఖానీ



కథ ప్రచురించిన 300m థింక్ బుక్ నుంచి



నా పేరు సోనమ్.
లదాఖ్ లో ఉంటాను.

సోనమ్, ఆమె స్నేహితుడు మనిష్ లఖానీ,
తన పెంపెడు కుక్క.



నేను ఐదో తరగతి చదువుతున్నాను.

మా కుటుంబానికి చెందిన పష్మీనా
గొర్రెల మందకు కాపలా కూడా కాస్తాను.



మాది చాంగ్ పా తెగ.

మేము ఒక చోట నుండి మరొక చోటకి
సంచరిస్తూ ఉండే గొర్రెల కాపరులం.



శీతాకాలంలో, లదాఖ్ లో అన్నీ గడ్డకట్టుకుపోతాయి. చివరకు పెద్దపెద్ద జలపాతాలు కూడా!

కానీ వేసవికాలంలో లదాఖ్ వెచ్చగా,
చాలా అందంగా ఉంటుంది!





లదాఖ్ లో నాకు బాగా ఇష్టమైన సరస్సు ఇది. దీని పేరు త్సో కర్ సరస్సు.



నాకు ఆటలు అంటే చాలా ఇష్టం! నా సైకిలే నాకు మంచి ఫ్రెండ్.



నా చిన్ని స్నేహితురాలు పెమాకు మాత్రం
తన పెంపుడు మేకపిల్లతో ఆడుకోవడమే
ఇష్టం.



పెట్టెల నిండా డబ్బు ఉండటం కంటే
గొర్రెలు, మేకలు, కుక్కలు ఉండమే
మంచిదని మా నాన్నమ్మ ఎప్పుడూ
చెబుతుంది.



జడలబర్రెల ఉన్నితో
చేసిన గుడారాల్లో మేము
ఉంటాము.

ఇది మా వంటగది.

జడలబర్రెలు మాకు
స్నేహితులే.
పంటలు పండించడంలో
జడలబర్రెలు మాకు
సహాయపడతాయి.





లదాఖ్ లో ఇంకా ఇతర జంతువులు కూడా ఉన్నాయి.



శాంతంగా ఉండే గుర్రాలు.



అరుదైన యురేషియన్ ఆట్టర్.




శంకు అనే హిమాలయా తోడేలు.



లదాఖ్ లో బౌద్ధ ఆరామాలు చాలా
ఉన్నాయి. ఇది థిక్సే బౌద్ధారామం.
ఇది సింధు లోయలో ఉంది.



కానీ అన్నింటికంటే గొప్ప విషయం ఏమిటంటే... లదాఖ్ లో ప్రశాంతమైన రాత్రి వేళ, ఆకాశం అంతా నక్షత్రాలతో నిండిపోతుంది!



## హిమాలయాలకు గుండెకాయ లాంటి ప్రాంతం!


మీ ఊరు నుంచి లదాఖ్ వెళ్ళే మార్గాన్ని గీయండి.

## చాంగ్ పాస్

చాంగ్ పా అనేది పాక్షిక సంచార తెగ. ప్రపంచంలోనే అత్యంత చల్లని ఎడారుల్లో ఒకటైన చాంగ్ తంగ్ అనే హిమాలయ టిబెటన్ పీఠభూమిలో వీళ్ళు జీవిస్తుంటారు. టిబెట్ నుంచి లదాఖ్ వరకు విస్తరించి ఉన్న పీఠభూమి అది.

చాంగ్ పా తెగవాళ్ళు పచ్చగడ్డి దొరికే ప్రాంతాలను వెతుక్కుంటూ ఒక చోటు నుంచి మరొక చోటుకి వెళ్తారు. మాంసం, ఉన్నితో వ్యాపారం చేస్తారు.

చాంగ్ పా ప్రజలు పాష్మీనా, జడలబర్రె ఉన్నితో చాలా అద్భుతమైన వస్తువులను అల్లుతారు.



చాంగ్ పా తెగ ప్రజలు బార్లీ, గోధుమ, బఠానీలను పండిస్తారు.

# కరిగిపోతున్న లదాఖ్ హిమానీనదాలు

లదాఖ్ లో చాలా హిమానీనదాలు ఉన్నాయి. మనందరికీ కూడా అవి చాలా ముఖ్యం. కానీ కాలుష్యం పెరిపోతుండటం, చెట్లు కొట్టేస్తుండటంతో భూమి వేడెక్కిపోతోంది. దానితో లదాఖ్ లోని హిమానీనదాలు కరిగిపోతున్నాయి.

### ఆలోచించండి

లదాఖ్ లోని గ్లేసియర్లు కరిపోకుండా ఉండాలంటే కాలుష్యాన్ని ఎలా తగ్గించాలి?

### అడగండి

పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ఏం చేయగలం?

### చర్చించండి

మీ స్నేహితులతో కలిసి, కాలుష్యం తగ్గించడానికి ఒక ఆరు నెలల ప్రణాళికను తయారు చేయండి.

### ఆచరించండి

మీ వంతుగా మీరు కొన్ని పనులు చేయండి.

- వీలైనంత ఎక్కువగా నడవండి లేదా సైకిల్ తొక్కండి.
- విద్యుత్ వాడకం తగ్గించండి.
- చెత్తను తిరిగి ఉపయోగించండి.
- గుడ్డ సంచులు వాడండి. ప్లాస్టిక్ ను తరిమికొట్టండి.
- మొక్కలు నాటండి.
- మీ చుట్టుపక్కల పండే ఆహార పదార్థాలనే తినండి.




లదాఖ్ వచ్చి నన్ను
చూడండి!

మనీష్ లఖానీ: ఫొటోగ్రాఫర్, సాహసాలు చేయడానికి ఇష్టపడేవ్యక్తి. ఆయనకు తన కెమెరా, సైకిల్, పర్వతాలు అంటే చాలా ఇష్టం. పర్వాతాల మీద ఉన్న ప్రేమతోనే ఆయన మళ్లీ మళ్లీ లదాఖ్ కి వస్తుంటారు.

KATHA

"కథ అనేది లాభాపేక్ష లేని అంతర్జాతీయ సంస్థ (www.katha.org). ఓనమాలు నుంచి పుస్తకపఠనం వరకు అన్నీ నేర్పించడానికి 1988 నుంచి నిరంతరాయంగా పనిచేస్తోంది. మా 30 ఏళ్ల అనుభవంలో పేదరికంలో ఉన్న పిల్లలకు విద్యను అందించాం, వారి కోసం పుస్తకాల్ని ప్రచురించాం."

''భారత కీర్తి కిరీటంలో ఒక విద్యారత్నం.'' – నయోయాకీ షినోహరా, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్, ఐఎంఎఫ్"

''ప్రపంచవ్యాప్తంగా కష్టాలతో కొట్టుమిట్టాడుతున్న పట్టణాల్లో సృజనాత్మక ప్రాజెక్టులు చేపట్టాలనుకునే వాళ్లకు కథ ఒక ప్రామాణికమైన ఉదాహరణ.''
-చార్లెస్ లాండ్రీ, ది ఆర్ట్ ఆఫ్ సిటీ మేకింగ్

''పిల్లల విషయంలో నిజంగానే మంచి దృక్పథంతో కథ పనిచేస్తోంది. అందుకే అది... పిల్లల కోసం అందమైన బొమ్మల పుస్తకాలు తయారు చేస్తోంది.''
– టైమ్ ఔట్

పిల్లలే సమాజంలో మార్పు తీసుకొస్తారు, అది స్థిరమైంది, నిజమైంది, పిల్లలు తమ పుస్తకాల్లో ఉన్నది ఉన్నట్టు చేస్తారు అన్న ఆలోచనే కథ పనిచేసే తీరును నడిపిస్తోంది''
– పేపర్ టైగర్స్

ఈ ఎడిషన్ మొదటగా 2021లో ప్రచురించబడింది.
కాపీ రైట్ కథ, 2017, 2021
పాఠ్యాంశం కాపీ రైట్ © మనిష్ లఖానీ
ఫొటోల కాపీ రైట్ © మనిష్ లఖానీ
"ఎ3, సర్వోదయ ఎన్ క్లేవ్, శ్రీ అరబిందో మార్గ్, న్యూ ఢిల్లీ 110017"
ఫోన్: 91-11 4141 6600 . 4141 6610
ఈమెయిల్: editors@katha.org, వెబ్ సైట్: www.katha.org
ISBN 978-93-82454-65-6

**మా లక్ష్యం:** ప్రతి చిన్నారి బాగా చదువుకోవాలి, అది సరదాగా సాగాలి!

లాభాపేక్ష లేని సంస్థగా 1988లో కథ ప్రారంభమైంది. ఇది ఓనమాలు నుంచి పుస్తకపఠనం వరకు అన్ని నేర్పించడానికి నిరంతరాయంగా పనిచేస్తోంది. పుస్తకాలు చదివేటప్పుడు చిన్నారులు, పెద్దవాళ్ళు పొందే ఆనందాన్ని మరింత పెంచేందుకే అంకితమైంది.
పేదరికంలో ఉన్న 1,00,000పైగా చిన్నారులతో కలసి పనిచేస్తోంది. నాణ్యమైన పుస్తకాలను అందిస్తూ, మధ్యమధ్యలో సూచనలు చేస్తూ వాళ్ళు చదవే స్థాయి మంచి ప్రమాణాలు అందుకునేలా చేస్తున్నారు.


సర్వ హక్కులు మావే. ప్రచురణకర్తల రాతపూర్వక అనుమతి లేకుండా ఈ పుస్తకంలో ఏ భాగాన్ని తిరిగి ప్రచురించకూడదు లేదా ఏ రూపంలోనైనా ఉపయోగంచకూడదు.

ఈ పుస్తకాల అమ్మకం ద్వారా వచ్చే మొత్తంలో 10 శాతం పేద పిల్లల చదువు కోసం కేటాయించి, వాళ్ళ జీవితాలను తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతున్నాం.



## ఇవన్నీ ఐఎల్ఆర్ పుస్తకాలు


సరదాగా, అర్థవంతంగా చదవండి






































**FOR OUR BOOKS**

**www.books.katha.org**

**"భారతదేశపు భిన్నసంస్కృతుల్లో ఏకత్వానికి ఈ కథల ద్వారా గుర్తింపు."**
**- ది పయనీర్**

బాలల కోసం

కథ పుస్తకం

ISBN 978-93-88284-81-3
www.katha.org

₹ XXX

ఇండిగో సిరీస్ లో